భారతదేశంలో ఆంగ్లో-అమెరికన్ వైరుధ్యాలు

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం-గాని ఫలితంగా-పెట్టుబడిదారీ విధానాన్నడి యూరోప్‌లో ఆరుదేశాలూ, ఆసియాలో నైజాతోసహా మూడు దేశాలూ బహుటపడ్డాయి. ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదుల మధ్యగల వైరుధ్యాలు మరింత తీవ్రతర మైనాయి.

ఈనాడు ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదుల మధ్య సంఘర్షణ యింకా సంకుచితమైన, ఇంకా భిన్నభిన్నమైన పెట్టుబడిదారీ వ్యవస్థలో జరుగుతోంది. అందుచేత మరింత తీవ్రరూపం దాలుస్తోంది. మరో యుద్ధంకోసం అమెరికా బ్రిటన్ పాలకవర్గాలు సంయుక్తంగా సాగిచేస్తున్న దురాక్రమణ విధానం వారిని బలహీన పరచడమేగాక, వారుభయుల మధ్యగల వైరుధ్యాన్ని మరింత తీవ్రపరచింది తమ తమ సామ్రాజ్యవాద ప్రయోజనాల మధ్య సంఘర్షణకు దారితీయటానికి ఆ పాలసీ దోహదమిచ్చింది

ఈవిధంగా పరస్పరం పోటీ పడుతున్న ఉభయ సామ్రాజ్యవాదాలకు ఆసియాదేశాలు-ముఖ్యంగా భారతదేశం-రంగస్థలంగా పరిణమించింది. ఉభయుల మధ్యపోరాటం చాలకాలంగా సాగుతున్నప్పటికీ, యుద్ధానంతర దశలో అది మరింత తీవ్రమవుతూ వస్తోంది.

ఆంగ్లో - అమెరికన్ వైరుధ్యాలు నానాటికీ తీవ్రతరం కావడమే నేటి పెట్టుబడిదారీ విధానంయొక్క ప్రత్యేక స్వభావం.

దీనిని గురించి 1928 లోనే స్టాలిన్ యిలా అన్నాడు: "పెట్టుబడిదారీ శిబిరంలోగల అనేక వైరుధ్యాల్లోకల్లా అమెరికా - బ్రిటన్ సామ్రాజ్యవాదుల మధ్యగల వైరుధ్యమే ప్రధానమైనది."

మళ్ళీ 1930 లో సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 16 వ మహాసభలో స్టాలిన్ ప్రసంగిస్తూ, ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఫలితంగా ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలో సహజంగాఉండే వైరుధ్యాలు తీవ్రతర మవడాన్ని వివరించుతూ, ఆంగ్లో అమెరికన్ వైరుధ్యాలను గురించే ప్రత్యేకంగా నొక్కి వక్కాణించాడు.

అతి ముఖ్యమైన సామ్రాజ్యవాద దేశాల మధ్యగల వైరుధ్యాల్లో అన్నిటికంటె ప్రధానమైనది అమెరికా-బ్రిటన్‌ల మధ్యనున్న దేనని ఆయన తెలిపాడు.

"తయారైనవస్తువులను ఎగుమతిచేసే సందర్భంలోనూ, పెట్టుబడులను ఎగుమతిచేసే సందర్భంలోనూ ఈ రెండు సందర్భాలలోనూకూడా అమెరికా బ్రిటన్‌లమధ్యనే పోరాటం ముఖ్యంగా సాగుతోంది.

ఆర్థికవ్యవహారాలను చర్చించే ఏ పత్రికచదివినా, వస్తువుల, పెట్టుబడుల ఎగుమతులను గురించి వివరించే ఏ డాక్యుమెంటు చదివినా ఈ విషయం స్పష్టంగా బోధపడగలదు. ఈ ఉభయ సామ్రాజ్యవాదాల మధ్య పోరాటం ముఖ్యంగా దక్షిణ అమెరికా, చైనా, పాత సామ్రాజ్యవాద రాజ్యాలకు చెందిన వలస, అధీన దేశాలన్నింటిలోనూ సాగుతోంది."

[— సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 16 వ మహాసభలో కేంద్రకమిటీ తరఫున స్టాలిన్ యిచ్చిన కేంద్రకమిటీ రిపోర్టు 22, 23 పేజీలు.]

భారతదేశంలో పరిస్థితి

అయితే నేడు ఇండియాలో పరిస్థితులు ఎలా ఉన్నాయి? ఆదేశాన్ని బానిసత్వంలో ముంచేందుకు బ్రిటన్, అమెరికాలు రెండూ ప్రయత్నంచేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. బ్రిటిష్ పెట్టుబడిదారులు తమ సామ్రాజ్యవాద లక్ష్యాలకోసం కృషిచేస్తూ, ఇండియాలో తమకుగల ఆధిపత్యాన్ని యథాతథంగా అట్టిపెట్టుకొని, దానిని మరింత సంఘటిత పరచుకోడానికి యత్నించుకున్నారు. ఇంకోవైపున అమెరికా పెట్టుబడిదారులూ, అమెరికా ప్రభుత్వాధికారులూ ఇండియాలో ఆర్థిక, రాజకీయ స్థానాలను సంపాదించుకోనేందుకు, భారతీయ మార్కెట్‌లో సాధ్యమైనంత లోతుగా చొచ్చుకొనిపోయేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.

అయితే అంతమాత్రాన ఆంగ్లో - అమెరికను సామ్రాజ్యవాదు లిరువురూ ఇండియాలో నేడు సమానమైన స్థానాలను కలిగి ఉన్నారని భావించరాదు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంఘంలో ఇదివరకు భారతీయ సభ్యుడుగా పని చేసిన శ్యామ్‌చంద్ ఇండియాలోని పరిస్థితిని ఎలా వివరించారో చూద్దాం. ఆయన గత సంవత్సరం డిసెంబరులో పాట్నాలో జరిగిన విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ ఇలా అన్నారు.

"భారత జాతీయ రంగంలోని అన్ని ముఖ్యశాఖల్లో నేటికి కూడా యింకా బ్రిటన్ కే ప్రధాన స్థానంఉంది. ఇండియాలోని జనపనార, పెట్రోలియం, బొగ్గు, అగ్గిపెట్టెలు, మైకా, మాంగనీస్, రాగి, నౌకా నిర్మాణ పరిశ్రమలపై ఇంగ్లండుకే ఆధిపత్యంఉంది. బ్యాంకింగ్‌లోనూ, ఎగుమతి దిగుమతి వ్యాపారంలోనూ బ్రిటన్ కే ప్రధాన స్థానం ఉంది."

మాటలకంటె అంకెలు చూస్తే యింకా స్పష్టంగా బోధపడుతుంది అందువలన ఈ పరిశ్రమలకు సంబంధించిన లెక్కలను పరిశీలించుదాం.

ఇండియా మంత్రివర్గ కార్యదర్శి 1951 జులైలో ప్రచురించిన మెమొరాండంలో ఈ క్రిందివిధంగా భారత పరిశ్రమల్లో విదేశ పెట్టుబడులున్నాయని తెలుపబడింది

ఇండియాలోని పెట్రోలియం పరిశ్రమలో నూటికి 97 వంతులు, రబ్బరు పరిశ్రమలో 93 వంతులు, అగ్గిపెట్టె పరిశ్రమలో 90, జనపనార పరిశ్రమలో 89, తేయాకు పరిశ్రమలో 86, లోహపరిశ్రమలో 78, బొగ్గు పరిశ్రమలో 62, రబ్బరు తోటల్లో 54, బ్యాంకులలో 46, విద్యుచ్ఛక్తిలో 43, యంత్రనిర్మాణ పరిశ్రమలో 38, బట్టల పరిశ్రమలో 21 వంతులు విదేశపెట్టుబడులున్నాయి.

భారతీయ ఆర్థికరంగంలో బ్రిటిషు పెట్టుబడులు ఎంతవరకు ఉన్నదీ, అమెరికన్ పెట్టుబడులు ఎంతవరకు ఉన్నదీ (1948 జూన్ 8 వ తేదీవరకు) రిజర్వుబ్యాంకు తయారుచేసి సమర్పించిన లెక్కల్లో తేటతెల్లంగా కనబడుతుంది.

ఆ లెక్కలప్రకారం ఇండియాలో 596 కోట్ల రూపాయలు విదేశ ప్రయివేటు పెట్టుబడులున్నాయి. ఈ మొత్తాన్ని అనేక భారతీయ పత్రికలు తక్కువ అంచనాగా భావించాయి.

మొత్తం ఇండియాలోని విదేశ పెట్టుబడుల్లో నూటికి 72 4 వంతులు బ్రిటన్‌వి, 6 2 వంతులు అమెరికావి.

ఈ లెక్కలు 1948 లో తయారుచేసినవైనప్పటికీ, ఆంగ్లో-అమెరికన్ పెట్టుబడుల దామాషా విషయంలో యీనాటికీ దాదాపు అంతే కేడా కనబడుతుంది. 1952 జులై 12 వ తేదీన భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి టి టి. కృష్ణమాచారి చేసిన ప్రకటన ననుసరించి, గతేనాలుగు సంవత్సరాల్లో 30 కోట్ల రూపాయల వరకూ విదేశ పెట్టుబడులు ఇండియాలో ప్రవేశించాయి. అందులో 24 కోట్ల 49 లక్షల రూపాయల పెట్టుబడి బ్రిటిష్ కంపెనీలనుండీ, 8 కోట్ల 20 లక్షల రూపాయల పెట్టుబడి అమెరికానుండీ వచ్చాయి.

భారత ఆర్థిక రంగంలో బ్రిటిష్, అమెరికా పెట్టుబడులు ఏయేశాఖల్లో ఎంతెంత వున్నాయో వివరంగా రిజర్వు బ్యాంకు లెక్కల్లో ఉదహరించబడింది. ఉదాహరణకు కొన్ని ఈ క్రింద యివ్వబడుతున్నాయి.

యంత్ర పరిశ్రమలోని విదేశ పెట్టుబడుల్లో నూటికి 69 4 వంతులు బ్రిటిష్ వారివి 7 3 వంతులు. అమెరికావారివి. ఎలక్ట్రికల్ సర్వీసు ఎస్టాబ్లిష్‌మెంట్సులోని విదేశ పెట్టుబడుల్లో నూటికి 94.8 వంతులు బ్రిటిష్ వారివి నూటికి 0 1 వంతులు అమెరికావారివి. రవాణాలో బ్రిటిష్ వారికి నూటికి 78 8 వంతులైతే అమెరికావారివి 6 వంతులు, గనుల్లో బ్రిటిష్ వారివి 83 8 వంతులైతే అమెరికావారివి 1 8 వంతులుమాత్రమే

బ్రిటిష్ పెట్టుబడుల ఆధిపత్యం

దీనినిబట్టి భారత ఆర్థిక రంగంలోని కీలక స్థానాల్లో బ్రిటిష్ పెట్టుబడుల ఆధిపత్యం ఎంత వున్నదో స్పష్టంగా బోధపడుతోంది.

"మేనేజింగ్ ఏజంట్సు" ద్వారా అనేక భారతీయ పరిశ్రమలూ, కంపెనీలూ వ్యవహరించుతూ ఇండియాలో సర్వసాధారణ విషయం అవన్నీ విదేశాలకు సంబంధించినవి. అయినా అవి భారత ఆర్థికరంగంలో చాలవరకు స్వదేశ పెట్టుబడులపై కంట్రోలును కలిగివుంటాయి

ఇండియాలో తమ స్థానాన్ని పటిష్టపరచుకొనే ఉద్దేశ్యంతో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పెద్దఎత్తున ఇండియా-బ్రిటిష్ సంయుక్తకంపెనీలను స్థాపించింది. దీనికితార్కాణంగా రంగూన్‌లో తయారుచేసే దుకుఇంపీరియల్ కెమికల్ ట్రస్టుకూ భారతీయ గుత్తపెట్టుబడిదారీ సంస్థ అయిన తాతాకంపెనీకి మధ్య జరిగిన ఒడంబడికను ఉదహరించవచ్చు.

అంతేకాదు; భారత బ్యాంకింగ్ విధానంలో బ్రిటిషు గుత్త పెట్టుబడిదారులకు అత్యంత ప్రముఖ స్థానంఉన్నదన్న విషయాన్ని కూడా ఈ సందర్భంలో మనం మరచిపోరాదు. బ్రిటిషు బ్యాంకులలో పెద్దవైన ఇంపీరియల్ బ్యాంక్, చార్టర్డు బ్యాంకు, హాంకాంగ్

వై. విక్టోరోవ

షాంఘైహై బ్యాంకుల్లాంటివి ఇంకా ఇండియాలో తమ కార్యకలాపాలను కొనసాగించుతూనే ఉన్నాయి

ఇండియాలో బ్రిటిష్ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్నితగ్గించి, ఇండియాను తన బలంకుబడిలోకి లాగడానికిఅమెరికా సామ్రాజ్యవాదం శతవిధాలాయత్నించుతోంది. ఇండియాలో తనకుగల ఆధిపత్యాన్ని యథాతథంగా అట్టిపెట్టుకొనేందుకు బ్రిటన్ ప్రయత్నం చేస్తున్నకొద్దీ, అమెరికన్ పెట్టుబడుల దాడి మరింత తీవ్రతరమవుతుంది.

అమెరికా సామ్రాజ్యవాదులు తమ యుద్ధ సన్నాహాల్లో ఇండియాకు ఎలాంటి ప్రముఖస్థానం యిచ్చారో అమెరికా సుప్రీంకోర్టు సభ్యుడు మిస్టర్ డగ్లస్ 1951 వేసవిలోచేసిన ప్రకటనను బట్టి మనం వూహించుకోవచ్చు. ఆయన ఆసియా దేశాల్లో పర్యటనచేస్తూ ఇలా అన్నాడు: "ప్రస్తుతం ఆసియాకు కీలకం భారతదేశమే"

ఇండియాలో చొచ్చుకొనిపోవడానికి అమెరికన్ పెట్టుబడిదారులు సరిగ్గా బ్రిటిషు పెట్టుబడిదారు లెలాంటి పద్ధతులను అవలంబించారో అలాంటి వాటినే అనుసరిస్తున్నారు. ఉదాహరణకు బ్రిటిషువారి వలెనే అమెరికావారుకూడా భారత పెట్టుబడులతో కూడిన ఉమ్మడి కంపెనీలను స్థాపించ జారంభించారు. "బ్రైజార్డు ఇంటర్‌నేషనల్ కంపెనీ" వారు ఒరిస్సారాష్ట్రంలో పెట్రోమాంగనీస్ కర్మాగారాన్ని నిర్మించేందుకు ఉమ్మడి కంపెనీని ఏర్పాటు చేసేందుకు ఇండియా ప్రభుత్వంతో ఒడంబడిక చేసుకొన్న విషయం అందరికీ తెలిసినదే.

ఈ ఒడంబడిక ప్రకారం అమెరికావారి భాగంనూటికి 51 వంతులైతే భారతీయుల భాగంనూటికి 49 వంతులు ఈ కర్మాగారంలో ఉత్పత్తి అయినదానిలో 100 కి 80 వంతులు అమెరికాకు ఎగుమతి చేయవలసి వుంటుందని ఈ ఒడంబడికలో ఒక మరతునుకూడా వ్రాసుకొన్నారు. ఇండియాలో నూనె గనులను పరిశోధించడానికీ, నూనెను శుద్ధిచేయడానికీ రెండు అమెరికా పెట్రోలియం కంపెనీలు అనుమతి పొందిన విషయం కూడా అందరికీ తెలిసిన సంగతే.

ఇండియాలో తమ పలుకుబడిని తమ సంఘటిత పరచుకొనేందుకూ, పెట్టుబడులను మరింత హెచ్చుచేసుకొనేందుకూ అమెరికా పాలకవర్గాలు తమ అధీనంలోవున్న అంతర్జాతీయ బ్యాంకుద్వారా అప్పులు పెట్టడానికి, ట్రూమన్ "దక్షిణ సూత్ర కార్యక్రమ" ప్రాతిపదికపై "సహాయం" చేసేందుకు సిద్ధపడుతున్నాయి.

అంతేకాదు, ఇండియా పై తమ బానిస మరతులను రుద్దేందుకూ, తమ చెప్పుచేతల్లో ఇండియా ఉండేటట్లు చేసుకోడానికీ అమెరికా వర్గాలు అనేక రోజులుగా తీవ్రమైన ఒత్తిడి తీసుకు రావడమేగాక బెదరింపులకూడా సిద్ధపడుతున్నారు.

తీవ్రమవుతున్న అమెరికాదాడి

యుద్ధానంతర సమస్యలలో భారత వాణిజ్య రంగంలో బ్రిటన్ స్థానాన్ని దెబ్బ కొట్టడానికి అమెరికా పెట్టుబడిదారులు తీవ్రంగా యత్నించారు. మొత్తంమీద ఇండియా విదేశాంగ వ్యాపారంలో అమెరికా భాగం చాలవరకు పెరిగింది లెక్కలు పరిశీలించితే యిది స్పష్టంగా కనబడుతుంది 1951 సంవత్సరం పూర్వార్ధ భాగంలో ఇండియా విదేశాంగ వ్యాపారంలో నూటికి 20 పాళ్ళు బ్రిటన్‌ది అంటే అమెరికా భాగం కంటే అది నూటికి 0. 1 వంతు మాత్రమే అధికం.

నానాటికి ఇండియా యొక్క విదేశ వ్యాపారంలో అమెరికా పాత్ర అధికం కావడంతో బ్రిటిష్ సామ్రాజ్యవాద వర్గాల్లో కంగారెక్కువైంది. డాలర్ ప్రాంతాన్నుండి ఎగుమతులను అరికట్టడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని బ్రిటిష్ పత్రికలు గగ్గోలుపెట్టడం ప్రారంభించాయి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయం లండన్‌లో జరుగబోతున్న కామన్‌వెల్తు సమావేశంలో అత్యంత ప్రధాన చర్చనీయాంశమైంది.

అమెరికన్ విదేశ వ్యాపార వ్యాప్తిని బ్రిటిష్ సామ్రాజ్యంలో ముఖ్యంగా ఇండియాలో అరికట్టడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతుల్లో తగిన శక్తి వంతమైన సాధనా లున్నాయి. అందులో ఒకటి తనసామ్రాజ్యములోని పౌండ్ స్టర్లింగ్ ప్రత్యేక సదుపాయం (ఇంపీరియల్ స్టర్లింగ్ ఫ్రిఫరెన్సు) దీనివల్ల ఇండియాలో ప్రవేశించే బ్రిటిష్ సరుకులకు అమెరికా సరుకులకంటే తక్కువ సుంకం చెల్లించడానికి అవకాశం ఉంది. ఇండియా స్టర్లింగ్ కూటమిలో ఉండటం బ్రిటన్‌కు మరో అవకాశం. ఇందువల్ల బ్రిటిష్ వారికి ఇండియా విదేశవ్యాపార సరళినీ డబ్బుమారకపు విధానాన్నీ నిర్ణయించడంలో ప్రముఖ స్థానం ఉంది.

అయితే వీటన్నింటి ఫలితంగా భారత ఆర్థిక రంగంలో బ్రిటిష్, అమెరికాల స్థానాలు ఎలా ఉంటాయి? బ్రిటిష్ పెట్టుబడులపై అమెరికా సామ్రాజ్యవాదం తన దాడిని ఎంత తీవ్రతరం చేసినప్పటికీ, యింతకు ముందు ఉదహరించిన లెక్కలుధృవపరస్తున్నట్లు భారత ఆర్థిక రంగంలో బ్రిటన్ ఆధిపత్యమే ప్రముఖంగా ఉండగలదు

ఇండియాలో అమెరికా పెట్టుబడులు దొచ్చుకొని పోవడం రోజురోజుకూ అధికమవుతున్నప్పటికీ, భారత ఆర్థిక విధానంలో బ్రిటన్‌కే ఆధిపత్యం కలదన్న వాదాన్ని లెక్కలతో చూపెట్టేటి పరిస్థితి ధృవపరచుతున్నది. ఈ విధంగా ఇండియాలో పరిస్థితులు అభివృద్ధి చెందుతున్నాయి. అందువలన 1952 సెప్టెంబరు 8 వ తేదీన "న్యూ టైమ్స్ పత్రిక [నెం 36] లో "ఇండియాలోఆంగ్లో-అమెరికన్‌ల వైరుధ్యం" అన్న శీర్షికతో ప్రచురించబడిన వ్యాసం పూర్తిగా పొరపాటుగా ఉన్నదని అంగీకరించవలసి ఉంది. [ఈ వ్యాసం 'క్రాస్‌రోడ్సు' పత్రికలో 1952 సెప్టెంబరు 28 వ తేదీ సంచికలో పునర్ముద్రించబడింది-సం.] ఆ వ్యాస రచయితలైన ఎ. కట్సెంకో, ఒబిటోవ్‌లు ఇండియాలో తీవ్రరూపంలో చొచ్చుకొని పోతూన్న అమెరికా పెట్టుబడులనుగురించి లెక్కలను ఉదహరించుతూ ఇండియాలో అమెరికా స్థానం బ్రిటన్ కలుకుబడితో సమానంగా ఉన్నట్లు చూపెట్టారు

ఇండియాలో బ్రిటిష్‌వారి ఆధిపత్యంపై అమెరికా పెట్టుబడుదారులు తీవ్రంగా దాడిచేస్తున్న ఫలితంగా ఇండియాను తమ బానిసత్వం క్రిందకు తెచ్చుకొనేందుకు అమెరికా పాలకవర్గాలు అడేపనిగా చేస్తున్న తీవ్ర ప్రయత్నాల ఫలితంగా ఆంగ్లో-అమెరికన్‌ల వైరుధ్యాలుమరింత తీవ్ర తరమవుతాయి. తత్ఫలితంగా ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదాల మధ్య పోటీ కూడా అధికమవుతుంది.

"ప్రవ్దా" పత్రికనుండి 8-12-1952 [రవ్యన్ భాషనుండి శ్రీ ఎ.బి. భార్డికర్ బేఫంగ్లీషులోకి అనువదించబడింది]

రతనాల పంట

డి. యల్. ఎన్. ఆచార్య

కంకుల బరువుతో
వంగిందిరా!
పసిడి మోముతో
పంట నవ్విందిరా!
ఆకుపచ్చనిచేలు
తిరగబారాయీ!
ననుచూచి పసిగింజ
నవ్వునవ్వింది!
పండిందిరా! మామాత
రతనాలకడుపు!
నిండిందిరా మాతేల్గు
వారల కడుపు!
కూలివారల మనసు
పొంగిందిరా!
భూదేవి మనసెంతో
పులకరించింది!
పక్షులహృదయమూ
పరవళ్ళు తీసింది
కంకికొక్కపిట్ట
'బిలబిలా' వ్రాలాయి!
పసివాని బోసినవ్వులా
'విసవిసా' మెరశాయి
క్రొంగ్రొత్త
క్రాంతిజ్యోత్స్నల్లు!

విశాలాంధ్ర

వ్యంగ్యరచన ★

ప్లానింగ్ మినిస్టర్

వి. నాగేశ్వర్

రాత్రి నిద్రించబోయే టప్పటికి నేను మామూలు మనిషినే. కాని నిద్ర లేచేటప్పటికే నేను మంత్రినయ్యానని తెలిసింది. దీన్ని గురించిన సూచనలు నాకు ముందుగానే తెలిసి వుండటంవల్ల నేనేమంత ఆశ్చర్యపడలేదనుకోండి. పార్టీ మీటింగుల్లో నా వాగ్ధోరణి మాచి అంతాఆశ్చర్యపోయేవాళ్ళు. పార్లమెంటులో ప్రశ్నలవర్షం. మరి నిచడం నాకు కొట్టిన పిండి. ఇప్పుడు నా పని జవాబిచ్చడంగాని ప్రశ్నించడం కాదు. పార్లమెంటులో ప్రశ్నలకు జవాబులిచ్చడానికి చాలా తెలివితేటలు చాకచక్యం అవసరమని మొదట్లో అనుకొంటుండేవాణ్ణి కాని అనుభవంలో అదేమంత పెద్ద పనికాదని తేలింది. కేవలం జవాబులు సిద్ధంగా వుంటే చాలు. జవాబులు? నా సెక్రటరీయే సిద్ధంచేసేవాడు. వాటినే నేను పార్లమెంటులో చెబుకుంటాను. అప్పుడప్పుడు జవాబిచ్చడానికి వ్యవధి కావాలంటూంటాను. అందరి సెక్రటరీల్లాగానే నా సెక్రటరీ కూడ చేసే పనే అవీ.

నేనుగాని నా డిపార్టుమెంటుగాని చేసేపనే సరైంది. దేశం సవ్యక్యాపులంగా నిలనిల్లాలంటే మావద్దలే ఏకైక పరిష్కారమార్గం ఎప్పుడైనా ఏదైనా ప్రశ్నలో చిక్కుపడితే వెంటనే నిరాకరించుమని నాసెక్రటరీ చెప్పాడు. అది చాల ఉపయోగంగానే వున్నది. పత్రికలవాళ్లెటూ నా జవాబుల్ని, ప్రకటనల్ని పెద్దపెద్ద హెడ్డింగులతో ప్రకటించనే ప్రకటిస్తారు ఏదైనా చెప్పిందీ పొరపాటని తెలిస్తే వెంటనే "నేను వాస్తవిక విషయం తెలియపర్చాల్సిందని ఆర్డరిచ్చాను" అంటేసరి. శ్మశానంలో శాశ్వత విశ్రాంతి తీసికొంటున్న దక్షిణాఫ్రికా ప్రధాని జనరల్ స్మట్స్ ఉదాహరణ నాకెప్పుడూ రడీగానే యుంటుంది ఒకసారి ఆయనను పార్లమెంటులో ఏగడసరో ఒక చిక్కుప్రశ్న వేశేటప్పటికి జవాబు సిద్ధం చెయ్యమని సెక్రటరీతో చెప్పాడట. దానికి జవాబంతా సులభంగా లభ్యం కాదు. అందుకని సెక్రటరీ "దీనికి జవాబు సిద్ధంచెయ్యాలంటే కనీసం 15 సం॥ లైనా పడుతుంది" అని తెలియజేశాడట. అప్పుడు స్మట్స్ "అయితే నేచెప్పేది వ్రాసుకో మనగానే అరరె! ఇది బహిరంగంగా వాళ్ళ కళ్ళల్లో దుమ్ముకొట్టటమే కదడీ అన్నాడట "అయితే వాళ్ళప్రశ్నకు జవాబివ్వడానికి మనకు 15 సం॥లు పడితే మనది మోసమని బుజువుచెయ్యడానికి వాళ్ళకు కనీసం 80 సం॥ లైనా పడ్తుందన్నాడట స్మట్స్.

నే నసలు ఏ డిపార్టుమెంటులేని మంత్రినుండి 'ప్లానింగ్ మినిస్టర్' నెట్లా అయ్యానో తెలియజేస్తా. కొద్ది రోజుల వరకు నాకే డిపార్టుమెంటు ఇవ్వకపోయే టప్పటికి ఏ మంత్రైనా మరణిస్తే బాగు డునను కొంటుండేవాణ్ణి కాని అనుభవంలో అదేమంత పెద్ద పనికాదని తేలింది. కేవలం జవాబుల సిద్ధంగా వుంటే చాలు. జవాబులు? నా సెక్రటరీయే సిద్ధంచేసేవాడు. వాటినే నేను పార్లమెంటులో చెబుకుంటాను. అప్పుడప్పుడు జవాబివ్వడానికి వ్యవధి కావాలంటూంటాను. అందరి సెక్రటరీల్లాగానే నా సెక్రటరీ కూడ చేసే పనే అవీ.

నేనుగాని నా డిపార్టుమెంటుగాని చేసేపనే సరైంది. దేశం సవ్యక్యాపులంగా నిలనిల్లాలంటే మావద్దలే ఏకైక పరిష్కారమార్గం ఎప్పుడైనా ఏదైనా ప్రశ్నలో చిక్కుపడితే వెంటనే నిరాకరించుమని నాసెక్రటరీ చెప్పాడు. అది చాల ఉపయోగంగానే వున్నది. పత్రికలవాళ్లెటూ నా జవాబుల్ని, ప్రకటనల్ని పెద్దపెద్ద హెడ్డింగులతో ప్రకటించనే ప్రకటిస్తారు ఏదైనా చెప్పింది

విజయనగర సామ్రాజ్య పాలనలో ★ వికసించిన తెలుగు సాహిత్యం

తంజావూరు, మధుర నాయక రాజులచరిత్ర

హంపీ విజయనగర పరిపాలన నాటి రాజుల వైభవము మొదలైన విషయాలను గురించి, సమకాలికులైన, న్యూనిజ్, పేస్-అను పోర్చుగీసు చరిత్రకారుల రచనలవల్ల మనం తెలుసుకోగలము. వీరిద్దరు కృష్ణదేవరాయలు అచ్యుత దేవరాయలు పరిపాలించిన కాలములో విజయనగర అస్థానములో ఉన్నారు. కృష్ణదేవరాయల రాయబారుగా దండయాత్రను న్యూనిజ్ స్వయంగాచూచి వర్ణించాడు.

విజయనగరం కేవలం రాజ్యం కాగు. సామ్రాజ్యం. ఆంధ్ర, తమిళ కన్నడ ప్రాంతాలను ఒకే ఛత్రాటిమీద నడిపించటం సామాన్య విషయంకాదు. సామ్రాజ్య నిర్వాహణ కలవరమైన సైనిక బలము, రాజనీతిజ్ఞత విజయనగర రాజులు అలవర్చుకున్నారు.

కృష్ణదేవరాయలకుగల సైనికబలాన్ని గురించి పేస్ ఇలా వ్రాస్తున్నాడు. "ఈ రాజువద్ద 10 లక్షల సైనికులు సంవత్సరం పొడుగునా వుంటారు. ఇదంతాస్థిరసైన్యం(Standing Army) వీరిలో 8వే వేలమంది గుర్రపు రౌతులున్నారు. ఏ క్షణంలోనైనా ఈ సైన్యం యుద్ధానికి సిద్ధంగా వుంటుంది. .....ఇంతపెద్దసైన్యాన్ని పోషించటానికి రాజుకు డబ్బెక్కడనుంచి వస్తుంది అని ఎవరన్నా అడుగుతారేమో! ఈ సైన్యమంతా వివిధ సామంత నాయకుల పోషణ క్రింద ఉండేది. ఈ సామంతులకు వేరు వేరు ప్రాంతాలపై అధికారం ఉంటుంది. ఆ ప్రాంతంలో పన్నులు వసూలు చేసుకోవటం మొదలైన బాధ్యత అంతా ఆ సామంతులదే. ప్రతి సామంతరాజు ఎంతెంత సైన్యాన్ని పోషించవలసిందీ కృష్ణదేవరాయలే నిర్ణయిస్తాడు ...

"ఈ సామంతులు ఈ సైన్యాన్ని పోషించుటతోపాటు ప్రతి సంవత్సరం ఇంత కప్పం అని రాజుకు చెల్లిస్తూ ఉంటారు. రాజుగారికి, కూతులు, పుట్టినప్పుడు, కొడుకు పుట్టినప్పుడు, రాజుగారి జన్మదినోత్సవంనాడు వీరు బహుమానాలు ఇస్తూ ఉంటారు" అని ఈ చరిత్రకారుడు వ్రాసాడు. కృష్ణరాయుల సైనిక బందనం స్వీకరించే దృశ్యాన్ని పేస్ కన్నులకు గట్టినట్లు వర్ణించాడు అశ్వకదళం, గజదళం, పదాతులు, ధానుష్కులు, ఫిరంగిదళం మొదలైన వాటినన్నిటిని వర్ణించాడు. పోర్చుగీసు సైనికదళం ఒకటి ఉండేది. గుర్రాలు రాయల్ చెరువు అను పేరుతో వ్యవహరించబడే చెరువులు రాయలసీమలోని అన్ని జిల్లాలలోనూ ఉన్నాయి. ఈ చెరువులకు నిరంతరం నీరు వచ్చేటట్లు అనేక కాలువలు కూడా విజయనగర రాజులు తవ్వించారు.

మొదటి దేవరాయులు విజయనగరానికి 12 మైళ్ళ దూరాన తుంగభద్రకు ఆనకట్ట కట్టి ఒక కాలువద్వారా విజయనగరానికి నీటినప్పాయ చేశాడు. కృష్ణదేవరాయలు 1521 కొర్రగల్లుపట్ట తుంగభద్ర వద్ద మరొక ఆనకట్ట కట్టించి, అనేక చెరువులకు నీరుపట్టేటట్లుచేశాడు. పోర్చుగీసు ఇంజనీర్లు కూడా ఈ ఆనకట్టల నిర్మాణంలో తోడ్పడ్డారు.

కృష్ణదేవరాయల కాలంలో మహార్నవమి ఉత్సవము అతి వైభవంగా 9 రోజులు జరిగేదట. ఇప్పటికీ మహార్నవమి దిబ్బ అను ప్రసిద్ధస్థలాన్ని హంపీలో చూడవచ్చు. కృష్ణదేవరాయలకు 12 మంది భార్యలు,వారిలోముగ్గురు రాణులు, అందులో ఒకరు పట్టమహిషి. ఇతని తమ్ముడు అచ్యుతదేవరాయల అంతఃపురంలో 500 మంది స్త్రీలుండేవారని న్యూనిజ్ వ్రాస్తున్నాడు.

రాజనీతి విషయమై కృష్ణదేవరాయలకు గల అభిప్రాయాలను ఆయన వ్రాసిన ఆముక్తమాల్యదనుండి గ్రహించవచ్చును "దేశమధ్యంలో అరణ్యాలుండరాదు. దానిని దొంగలు, దారిదోపిడిగాండ్రు స్థావరం చేసుకుంటారు. కాని పరిచారులలో అరణ్యాలుండటం మంచిది. ఆ అరణ్యాలలోని అడివిజాతులవారితో స్నేహసంబంధాలు నెలకొల్పుకొనుటద్వారా, రాజ్యానికి వారు కాపలావారుగా ఉంటారు. అదేగాక ఆపరిచర భూములు నిష్ఠలైన కూలులకు ఉచితంగా సాగుకు ఇవ్వవలెను. అడవి జాతులవారు, ఈకూలులు ఒకరిపక్కనే ఒకరు ఉండవుండటంవల్ల ఒకరిమీద మరొకరు ఫిరంగులు - పోర్చుగీసువారి సహాయంతోనే కృష్ణదేవరాయలు సంపాదించగలిగాడు.

ఇదేవిషయమైన్యూనిజ్ ఇలావ్రాస్తున్నాడు: "విజయనగర రాజులు ఎంత సైన్యం కావాలంటే అంత సైన్యాన్ని సమీకరించగలరు. అచ్యుతరాయలకు పదాతి దళమే 6 లక్షలకు పైగావుంది. 24 వేల గుర్రాలున్నవి. వీటి పోషణ బాధ్యత అంతా సామంతులదే - ఈ సామంతులు కౌలుదార్లవంటి వారు (rentors) ఒక సామంతునున్నాడు. అతను తనప్రాంతంలో 120 లక్షల నాణెములు వసూలు చేస్తాడు. ఇందులో 60 లక్షలు నాణెములు కప్పం చెల్లిస్తాడు మిగతా ధనంతో సైన్యాన్ని పోషిస్తాడు. సామాన్య రైతులు చాలా బాధలు పడుతున్నారు. ఈ సామంత ప్రభువులు అతి నిరంకుశంగా పరిపాలన జేస్తూ ఉంటారు"

కృష్ణరాయలకు పూర్వము ఇంతటి పెద్ద సైన్యాన్ని పోషించిన రాజులు లేరు. కాకతీయులకు గల స్థిర సైన్యం కొద్దిపాటి మాత్రమే. యుద్ధం వచ్చినపుడు గ్రామాలనుండి సైనికులను సమీకరించేవారు. విస్తారమైన స్థిర సైన్యాన్ని పోషించే పద్ధతి మహమ్మదీయులు మొట్టమొదట ప్రారంభించారు. ఇతర రాజ్యాలను ఆక్రమించి, సామ్రాజ్యాన్ని విస్తరింపజేయుటకు ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న ఢిల్లీ సవాబులు లక్షలకొలది సైన్యాన్ని ఎప్పుడూ పోషిస్తూ ఉండేవారు. కృష్ణదేవరాయలు కూడా అదే పద్ధతి అవలంభించాడు. ఈ విషయంలో పోర్చుగీస్ వ్యాపారస్తులు, సైనికులు కూడా చాలా సహాయపడ్డారు. యూరోపియన్ వర్తక